Reg. No. M. 3152.

# జమీన్ రైతు

"ZAMIN RYOT"

A Telugu Weekly Voice of Ryots & Zamin Ryots

ప్రతి శుక్రవారము ప్రకటింపబడును

సంపుటం 5
సంచిక 40

నెల్లూరు 11-12-36 శుక్రవారము.

సం॥ చందా 3-0-0
విడిప్రతిక ఒక అణా

## జర్మనీ విధ్వంసము కొరకు ప్రాన్సు చతురంగము.

## స్పెయినులో మహాసంగ్రామము కేంద్రీకరించి యున్నది

[illegible]

[illegible]

[illegible]

[illegible]

# రాజ్యాంగ విధానతత్వము

పాటూరు సుబ్బరావయ్యగారు

రాజ్యాంగ సిద్ధాంతములు ప్రారంభమయిన నాటినుండియు సంఘ పరిపాలనము గురించి వివిధములగు ప్రశ్నలు అనాదినుండి బయలుదేరు చునే యున్నవి. సంఘనిర్మాణము గావించుటెట్లు? ఇది ఏ విధముగ ... [illegible]

[illegible]

సశేషము.

## ఎన్నికల ప్రచారము - ప్రభుత్వోద్యోగుల వైఖరి.

ఈనెల 3 వ తేదిన చెన్నపురి శాసన సభా సమావేశమును ముగించుచు గవర్నరు గారిటుల పల్కిరి.

ఈ రాష్ట్రమున నూత్నప్రభుత్వము సంబంధించినంతవరకునూ తన రాజ్యాంగమును ప్రవేశపెట్టుటకు అవసరమగు ఏర్పాటులు పూర్తియైనవి. ఇంకను ఏవైన కొరవయున్నచో అవియును పూర్తియగుచున్నవి. శాసన సభలకు ఎన్నికల విషయమున ఓటరుల జాబితాలు ప్రకటింపబడెను. ఎన్నికల అధికారులు పోలింగు స్టేషనులను, పోలింగు స్టేషనుల వద్ద దుండగములను జరుగకుండ నిరోధించు ఏర్పాటులను గావించుచున్నారు. ఎన్నికలలో పూర్తిగ నిష్పక్షపాతముగ నుండవలెనని ప్రభుత్వోద్యోగులిదివరకే హెచ్చరింపబడిరి. కాని ఎన్నికల ప్రచారమును కాలద్రోయుట కుద్దేశింపబడు ప్రచారమును ప్రభుత్వము మరే మాత్రమును సహింపదని ఈసందర్భమున నేను స్పష్టముగ ప్రకటింపవలసియున్నది. ఇందుకుగాను న్యాయమగు ఎన్నికల ప్రచారమున కట్టుబడగలుగుచు అక్రమమగు మరియుగు అన్యాయపు చర్యల నొనర్చుటకును ప్రయత్నించు వ్యక్తులపైనను సంస్థలపైనను ఏమాత్రమును సంకోచింపకుండ వెంటనే చర్యతీసుకొనవలెనని ప్రభుత్వోద్యోగు లందరకును హెచ్చరింపబడును. ఏవిధమగు భయమును నిర్బంధము లేకుండ ప్రజలు స్వేచ్ఛగ ఎన్నికలయందు పాల్గొనుటుల చేయుటయే నూత్నప్రభుత్వము యొక్క ప్రధానాదర్శము.

## తుంగభద్ర ప్రాజెక్టు ఒడంబడిక కుదురుట.

తుంగభద్ర నీటివంపకమును గురించి మద్రాసు, మైసూరు, నైజాము ప్రభుత్వములమధ్య ఒడంబడిక కుదిరెను. ఈ రాజ్యములు నిర్మించు విషయమున హైదరాబాదు ప్రభుత్వముతో వివరముగ షరతులు నిర్ణయించుకొనుటకు కొంతకాలము పట్టును మద్రాసు ప్రభుత్వము వారు నేలరెండు నీరము పంటలవివరము ఎన్ని ఎకరములకు యీ స్కీమువలన నీరువారును అనువిషయముల గూర్చి విచారణ వెంటనే ప్రారంభింతురు. తిరుపతి సముద్రమువద్ద విద్యుచ్ఛక్తి కొరకు కావేరి నీటిని వుపయోగించు కొన్నందుకు మైసూరు ప్రభుత్వమున కెంతధనమీయ వలెనో గూడ పరిష్కారమయ్యెను.

## గ్రంథాలయాల సంఖ్యలు

| | | | |
|---|---|---|---|
| రష్యా లెనిన్ స్టేటు లైబ్రరీ | 60 లక్షల | గ్రంథములు | |
| పారిస్ నేషనల్ లైబ్రరీ | 40 | ,, | ,, |
| అమెరికా కాంగ్రెసు మెమోరియల్ | 85 | ,, | ,, |
| బ్రిటిష్ మ్యూజియం లైబ్రరీ | 28 | ,, | ,, |
| వియన్నా నేషనల్ లైబ్రరీ | 12½ | ,, | ,, |
| ఇంగ్లండు కేంబ్రిడ్జి లైబ్రరీ | 12½ | ,, | ,, |

హిందూదేశ గ్రంథాలయముల సంఖ్య

| | | | |
|---|---|---|---|
| కలకత్తా ఇంపీరియల్ లైబ్రరీ | | 1లక్ష 62వేల | గ్రంథములు |
| కలకత్తా యూనివర్సిటీ లైబ్రరీ | | 1లక్ష 80వేల871 | ,, |
| అలహాబాదు | ,, | 80వేలు | ,, |
| ఢాకా | ,, | 78918 | ,, |
| పంజాబు | ,, | 78480 | ,, |
| మద్రాసు | ,, | 94892 | ,, |
| కాశీ | ,, | 64684 | ,, |
| లక్నో | ,, | 48872 | ,, |
| బొంబాయి | ,, | 41172 | ,, |
| ఉస్మానియా | ,, | 34000 | ,, |
| అన్నామలై | ,, | 31000 | ,, |
| నాగపూరు | ,, | 25850 | ,, |
| అలీఘరు | ,, | 25190 | ,, |
| మైసూరు | ,, | 20685 | ,, |
| ఆంధ్ర | ,, | 18000 | ,, |
| పాట్నా | ,, | 12627 | ,, |
| రంగూను | ,, | 14142 | ,, |
| ఢిల్లీ | ,, | 12006 | ,, |

## అంతర్వర్ణ భోజనము.

400 సవర్ణులు, 400 మంది హరిజనులు 6 తేదిన నాగపూరునందు అంతర్వర్ణ భోజనమందు పాల్గొనిరి. ప్రసిద్ధ సంస్కృత విద్వాంసుడగు కేయలే దత్తాత్రిగారు అధ్యక్షతగల సహభోజన సంఘమువారు దీనిని ఏర్పాటుచేసిరి.

## జవహరిలాల్‌గారు కాంగ్రెసునకు మూడవసారి మూర్ధాభిషిక్తుడగుట.

### 8 రాష్ట్రములం ఏకగ్రీవముగ ఎన్నుకొనెను

బెంగాలు, బొంబాయి, సంయుక్తపరగణాలు, బెరారు, ఢిల్లీ, గుజరాతు, సింధు, బీహారు రాష్ట్రాల కాంగ్రెసు సంఘములు జవహరిలాలు గారిని ఫైజపూరు కాంగ్రెసు అధ్యక్షులుగ ఏకగ్రీవముగ ఎన్నుకొనెను.

మహారాష్ట్ర సంఘ ఎన్నికలలో జవహరిలాలు గారికి 71 ఓట్లును ... గారికి 4 వోట్లు వచ్చెను. పట్టాభి సీతారామయ్యగారికి ... ఓట్లువచ్చెను. ... జవహరిలాలు గారు ఎన్నుకొనబడిరి.

కర్ణాటక రాష్ట్ర ఎన్నికలలో బోసుగారికి

### 4 రాష్ట్రములు అఖండ మెజారిటీతో ఎన్నుకొనెను

11 ఓట్లును, జవహరిలాలు గారికి 6 ఓట్లును వచ్చెను.

ఆంధ్రరాష్ట్ర ఎన్నికలలో జవహరిలాలు గారికి 90 ఓట్లును, పట్టాభి సీతారామయ్యగారికి 19 బోసుగారికి 6 ఓట్లును వచ్చెను.

ఉత్కళ రాష్ట్ర ఎన్నికలలో 9 మంది ... జవహరిలాలు గారికి 7 న్ను, బోసు గారికి 1 ... గారికి 1 ఓటు వచ్చెను.

తమిళ నాడులో జవహరిలాలుకు 180 ఓట్లును బోసుగారికి 11 సీతారామయ్యగారికి 2 ఓట్లును.

## జస్టిసు ప్రభుని ఎన్నికానంతర విలాపము.

(కవి: విద్యానాథుఁడు.)

జస్టిసుశోభమగు సరసుండు కిరుకతి
ఆసజయమొందె నీ యోట నేడు
కళ్ళముప్రాంతాలమకుటహీనప్రభువు
ఓటు కెందెను "ఓటు"యోట నేడు
బుచ్చినాయకుడగు మద్దుకృష్ణారెడ్డి
ఓటమివలచె నీ యోట నేడు
పెంకేనిజస్టిసు వీరులెల్లరుబోంది
ఓటుఁదగ్గతుల నీ యోటనేడు
ఘనకార్యంబులెన్నిదో గ్రూరతమెయి
జేసి చేయించి జయమున చెలగినాడ
నాస్తవరులెల్ల నెన్నిక యోటలోన
జోడికొక నాకు దిక్కెవ్వ
రుర్వియందు॥

నారాజ్యంబును నాబలంబు వసియె
నానేస్త కాంగ్రెడ్లెల్లరు
నారైతాంగము నాగులాములెకదా!
నాపక్షమెల్ల జయం
జేసేరు బడియుండ జాలదోకో? యం
చేనెంచితి గని నే
డీసెను మగునంచు నెంచనెపుడు
యిాశా! మహేశా! ప్రభూ!

నిర్భాగ్యులౌ రైతు గర్భముల్ జీల్చియు
రక్తపానం బొనర్చంగివచ్చు
హెచ్చుగద్రవ్యంబు నిచ్చువ్యయముజేసి
స్వర్గభోగంబుల బడయవచ్చు
అన్యదుస్సాధ్యమౌ వన్యమృగంబుల
వేటలోఁగనుమాడి వేయవచ్చు
చట్టాలసన్నింట సవరణలెన్నని
యనుకూలగతుల జేయంగవచ్చు
కాని ఘనశక్తియుతమహా గర్వభంగ
రైతుజన పక్షకాంక్షిత రక్షణైక
దీక్ష వెలుగొందు విశ్వప్రదీప్తచరిత
కాంగ్రెసునెదిర్చి విజయము
గాంచరాదు॥

రైతుహృదయము కాంగ్రెసారామమందు
విమలస్వాతంత్ర్యవాయువుల్ పీల్చిపీల్చి
జస్టిసన నేవగించును సమయమిదియ
కాంగ్రెసునజేరి మోక్షము గాంచు
కొఁడు॥

రైతులెల్లరు స్వాతంత్ర్య రథముమీఁది
భరతమాతనెక్కించియు పావనమగు
జయజయారావములనదె సల్పుచున్న
వారు సంతోషభరిత సుస్వాంతు
లగుచు॥

---

కోవూరు పంచాయితీబోర్డు ప్రెసి
డెంటుగారగు మ॥రా॥రా॥ శ్రీ కోడూరు
రాధాకృష్ణారెడ్డిగారికి పౌరులు 30-11-36
తేదిన అల్పాహారవిందు ఒసంగు సందర్భ
మున సమర్పించిన

## వినతి పత్రము.

(రచయిత నారపరెడ్డి రామిరెడ్డి గారు.)

శ్రీలావణ్య కృపాకటాక్షములతో
చెల్వొందు శేషవ్వకో
అలంబందున పార్థుతేరిన గలందాసీనుడై
శత్రులం
గూలంద్రోసి జయంబు పాండవులకే
గూర్పించుదేవుండు రా
ధాలోలుండు సతంబు బ్రోచు మం
రాధాకృష్ణ భద్రాత్మగా॥

నవవర్షములు పెంచి నాణె బుగల్పించి
సన్నపరెడ్డి సుబ్బన్నవీడె
మూడేండ్లుపోషించి మురిపెంబులలరించి
పరుగుపాటిఘనుండు విడిచిపోయె
ఆరేండ్లుపాలించి ఆదరంబునుజూపి
రామిరెడ్డిగారు విశ్రాంతిగనిరి
అంతదై యింతదై అన్నిసుద్దులు నేర్చి
పంచాయితీబోర్డు పడతియిపుడు
మిమ్ము వరియించినది బుధశ్రేష్ఠులసంగ
ఎటులపాలించు కొందురో ఏమొగాని
మేముమాత్రము నత్యేపు ప్రేమతోడ
దలచుచుందుము మీరు సద్యశము
గూర్ప॥

పేదలంగనుజూపు ప్రేమభావంబును
సర్వసమత మీదు శాంతగుణము
యువకుల ఎడబూపు ఉత్సాహగరిమంబు
త్యాగశీలమికె తగునుగాదె
ప్రజలుమీకునిచ్చు పంచాయితీబోర్డు
మెరుగులవశముజేసి యూపకొనక
ప్రజలుమేలునెంచి పాలించి న్యాయంబు
యశముగాంచి మీరు యశము
బెందు॥

ప్రజలయాశయములు పలుమారువరి
కించి జాతీయతత్వంపు సత్యమెరిగి
ప్రజలసద్భావాల పాటించి మీరలు
మీదునసద్బోధ ప్రేమించి వారు
ఒకడుదేవుండన్న ఒకరుదెయ్యమనక
ప్రజలుమీరేకమై బలముపెంచి
ఈ సంఘశక్తిచే నెల్లకార్యంబుల సుల
భతనెరవేర్చి సుఖముగాంచి

పేదలందుకు బల్లుతోడయి ప్రేమజూపి
ప్రజలమన్ననలంది మీరు పలుకుబడిని
మాయురారోగ్యభోగ భాగ్యంబు
లంద
జేయుగావుత ఇవి ప్రజాశిస్సులార్య॥

---

## తుంగభద్ర ప్రాజెక్టు

తుంగభద్రప్రాజెక్టు సీపు పంపకము గురించి మదరాసు, మైసూరు, నైజాము ప్రభుత్వ ప్రతినిధుల సమావేశము గత వారమున మదరాసు ప్రభుత్వ కార్యాలయమందు జరిగెను. ఈ ప్రభుత్వముల మధ్య ఏకీభావము కుదురలేదు. 4 తేదితో సభ ముగిసెను. ఈ సమస్య పరిష్కారము ఇండియా ప్రభుత్వమువారు నియమించు మధ్యవర్తుల బోర్డుద్వారా పరిష్కారము కావలసియున్నది.

---

## ఒకేసారి 3 బిడ్డలు.

చెంగల్పట్టు జిల్లాలో కరుప్పాయి అనే యిరువై వత్సరముల వయస్సుగల స్త్రీ ఒక్కసారి ముగ్గురు పిల్లలను కనెను. ఒక్కొక్కబిడ్డ బరువు 9 ఔన్సులు. తల్లి బిడ్డలు బాగుగనేవున్నారు.

---

## దొంగ ఓట్లకు అరెస్టు

కాసూరు మునిసిపల్ ఎన్నికలలో దొంగఓట్లను ఇచ్చినారను నేరముక్రింద 20 మందిదాకా అరెస్టు చేయబడిరి. ప్రత్యర్థి గాంచిన అక్షేపణలపై పోలీసువారు అరెస్టుగావించిరని తెలియుచున్నది.

---

మద్రాసునకు క్రొత్తకమీషనరు.

దివాన్‌బహదూర్ ఆర్. సుబ్బయ్య నాయుడుగారు మద్రాసు కార్పొరేషను కమీషనరుగ నియమింపబడిరి.

---

తమిళనాడు కాంగ్రెసు అధ్యక్షుని ఎన్నికలు.

---

తమిళనాడు కాంగ్రెసు అధ్యక్షపదవికి ఎన్నికలలో వి. తిరుమంగ మొదలియారుగారికి 104 ఓట్లును, సత్యమూర్తిగారికి 59 ఓట్లును వచ్చుటచే మొదలియారుగారు వరింపబడిరి.

---

ముత్రాయందు గోవధ మాన్పుటకై హిందువులు గోవధశాలముందు సత్యాగ్రహమును ప్రారంభించిరి.




డాంగ్రేగారి
బాలామృతము సేవించిన బిడ్డలు
యిటుల ఆరోగ్యవంతులగుదురు!

# డాంగ్రేగారి బాలామృతము ఏమిచేయును?

### డాంగ్రేగారి బాలామృతము.

(1) బిడ్డలకు మంచి ఆరోగ్యం, పుష్టి కలిగించడంలో దీనికి మించినది లేదు.

### డాంగ్రేగారి బాలామృతము.

(2) బిడ్డల బలహీనతను పోగొట్టును.

### డాంగ్రేగారి బాలామృతము.

(3) బిడ్డల పండ్లను శుభ్రముగనుంచును.

ప్రాపయిటర్లు:—

కె. టి. డాంగర్ అండ్ కంపెని,

బొంబాయి, 4

## మోపాడు సర్కిలు

నా సంచారములోని విశేషాలు.

ఇంద్రగంటి సుబ్రహ్మణ్యం

[illegible]

### ప్రజలు.

[illegible]

### ఆహారము.

[illegible]

### విద్య.

[illegible]

### ప్రజల స్వభావము.

[illegible]

### ఇతరవిషయాలు.

[illegible]

(సశేషము.)

[illegible]


## క్షయ! క్షయ!! క్షయ!!!

[illegible]

[illegible] 1936 [illegible] 102 [illegible]

ఇట్లు,

S. D. వి. నారాయణస్వామి నాయుడు.

[illegible]



బిడ్డల లివర్ & స్ప్లీన్ వ్యాధులకు

పండిత డి. గోపాలాచార్యులు వారి

బాల భాస్కర

ఆయుర్వేదాశ్రమము, మదరాసు.





అనాల్జిన్ (రిజిష్టర్డు)

[illegible]

# పాత్రోగారి ఎలక్షన్ ప్రచారము

—[•]—

## అందరు తనవారేనని కలియవేసుకొనుట

—[•]—

(యాత్రికుడు)

విశాఖపట్టణ జిల్లా, ఇచ్ఛాపురం, శ్రీకాకుళం తాలూకాలకు గల మదరాసు శాసనసభ స్థానానికి కాంగ్రెసుకు పోటీగ నిలబడుచున్నానని యీమధ్య పాత్రోగారు కారులో బయలుదేరి ప్రచారము చేస్తూ ప్రజలకు నేనే అచ్చమైన ప్రజాసేవ చేయుచున్నవాడను కాంగ్రెసువారు రాజద్రోహులని బోధచేయుచున్నారట.

• • •

చిరకాలమునుండి మాటీటు పుచ్చుకొంటూ మెంబరులై మంత్రులైధనవంతులై చేసిన ఘనకార్యాలేమిటియని యనేకులు ప్రశ్నిస్తూన్నారట.

• • •

అచ్చువేసిన దండిగ కాగితాల ఉత్తరాలు వందలకొలది అనేకులకు పోస్టు చేయుచున్నారట. వాటిలో "నేనిదివరకు మీతో అన్నివిషయాలు మాట్లాడియున్నాను, శాసనసభసభ్యునుగా నుంటూ యింతవరకు నేనుచేయుచున్న ప్రజాసేవ మీకు తెలియనిదేకాదు. అధికము వ్రాయనవసరములేదు. నాది ఎఱ్ఱరంగుపెట్టె. అందులో మీవోట్లు వేయించాలి" అనియింకేమేమొ యున్నదట.

• • •

అయ్యోదేవుడా యీ పాత్రోగారి పెద్దమనిషి. తరవా బలేబాగుందే, నాతో మెప్పుడు కలియనిదే, అన్నిసంగతులు మీతో చెప్పియున్నానని ఉత్తరాలు వ్రాస్తున్నారే, నాముఖము వారికిగాని వారిముక్కు మొఖము నాకుగాని తెలియదే, నాపేరు వారిజాబితాలోకి యెక్కించిన పెద్దమనిషి యెవరో, ఉత్తరాలవలన ఓటులువస్తావనుకొంటున్నారు, పాపము పాత్రోగారి పంటపండుతుందో లేదో, అని ప్రతివారూ అనుకుంటున్నారు.

• • •

ఈ మధ్య శ్రీకాకుళంకు మేదో కారణముపై వెళ్లియున్న నుంగనుబులు కరణాల దరిని పాత్రోగారు పలకరించిరట. వీపులుచరిచి ఓ హూరా అంతాబాగున్నారా, చాలారోజులకు కలుసుకున్నాం, ముందుకు మీరంతా పదములుకట్టి పని చేయువలసియున్నది, రాబోయే యెన్నికలలో మీరంతా యెఱ్ఱరంగు పెట్టెలో ఓటులు వేయువాలి, నానగతి మీకు తెలియదాయని అనేక కబుర్లు చెప్పినారట.

• • •

"చిత్తము, చిత్తము బాబు తమకై అప్పుడే నడుములు కట్టియున్నాము తమ సంగతి పూర్తిగా తెలుసుకొనికూడ మరచిపోతామా అని కొందరు పక్కవిన యాలతో అన్నారట దీనిభావమేమి తిరుమలేశా!

• • •

బాబు సీవీపు చరుపులు మాకు తెలుసును. వీపుపై సొక్కి కఱ్ఱము చేతపట్టుకొని తన యిష్టానుసారి చలాయించే ముందు రాతుకూడ గుర్తున్నది యీ లాగే చెఱుపుకో చూస్తాము. మీ కాకదంపతులు మీ యెఱ్ఱరంగు పెట్టెండము, యెఱ్ఱరంగు చిహ్నము మాకు తెలియదనుకున్నారా బాబు ప్రభుత్వము ఏ సంగతి సున్నాసక్తికి తెలియుని తెలిసుకేయు మీ యెఱుపులో మేము ఓటులు వేసి మీనపోయింది పాత్రోగారు అని కొందరు గుసగుసలాడుకున్నారట.

• • •

కృష్ణజిల్లాకు పోలీసు సూపరెండెంటుగాయున్న పాత్రోగారి పుత్రులు ఈ మధ్యవచ్చి, అచ్చటచ్చటి పెద్దలను పలకరించుకుంటూ పలుతావులయందు కనుపించారు. వీరి పలకరింపులన్నీ పాత్రోగారి ఓట్లకోసరమేననిన్నీ కృష్ణాజిల్లా నుండి విశాఖపట్టణ జిల్లాకు బదిలీచేయించుకుందురని పెద్దలు చెప్పుకొనుచున్నారు. ప్రభుత్వాధికారాలు కూడ పాత్రోగారు వినియోగింప చూచుచున్నా[...]గాగోలు. కాని ప్రభుత్వము య[...] సమ్మతించునేమో చూడవలసియు[...]

—

మదారాసుకునకు కొత్తపరీక్ష.

బి. జయరామానాయుడుగారు, యం. యల్. సి. మద్రాసు పరీక్ష నియమింపబడిరి.




# శ్రీ వినాయక సినిమా, నెల్లూరు

**1-12-36 మంగళవారం మొదలు.**

ప్రజలు అనేక నెలలనుండి ఎదురుచూచుచుండిన
పౌరాణిక చిత్రములకెల్ల శిరోభూషణమై భారతావనికి ఆదర్శప్రాయమైన
తులసీమహాత్మ్యపు నిర్మాణమునకై ఒక లక్ష రూపాయలు వెచ్చించి వ్యయప్రయాసలకోర్చి
తయారు చేయబడిన తెలుగుటాకీ

# సతీ తులసి

మైసూరు, హైదరాబాదు, మదారాసులలో అనేక వారములు నడచి లక్షలకొలది
ప్రజలచే మెప్పునడసినది.

అసమాన గాన మాధుర్యము - అద్భుత నాట్యప్రదర్శనములు - మధుర కవితావిశేషము - ప్రాచీన
భరతనాట్యము పునర్వికాసముపొందించిన శ్రీమతి రాగిణీదేవి నృత్యము.

—: ముఖ్య పాత్రలు :—

| | | | |
|---|---|---|---|
| సంగీతవిద్వాన్ బి. ఎస్. రాజయ్యంగారు | ప్రహ్లాదనాథుడు | నెల్లూరు నాగరాజరావు | ... ఇంద్రుడు |
| వేమూరు గగ్గయ్య | ... జలంధరుడు | కాశీచంచు ... | ... ప్రచండ |
| మాధవపెద్ది వెంకట్రామయ్య | ... శివుడు | వెంకటరెడ్డి ... | ... బ్రహ్మ |
| దొమ్మేటి సత్యనారాయణ | ... విష్ణువు | కరిబ్రహ్మశాస్త్రి | ... మార్కండ |
| ఘంటశాల రాధాకృష్ణయ్య | ... నారదుడు | రామతిలకం ... | ... బృంద |
| పులిపాటి వెంకటేశ్వర్లు | ... శుక్రాచార్యుడు | శ్రీరంజని ... | ... పార్వతి |

—o—

శ్రీ రామా ఫిలింమ్సు, నెల్లూరు.


Printer Publisher, and Editor—N. Venkatarama Naidu, Zamin Ryot Press, Gandhi Chouk, Nellore.